RNI No - APTEL/2022/81596

# జనోదయ

కరీంనగర్ బుధవారం 04.02.2026 సంపుటి : 03 సంచిక : 63 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Wednesday 04.02.2026 Volume: 03 Issue 63 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## పోటీకి సై అంటే సై

5



### గవర్నర్ కోటా ఎమ్మెల్సీల కేసు

## మార్చి 19కి వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 :** రాష్ట్రంలో వివాదాస్పదంగా మారిన గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించిన కేసును సుప్రీంకోర్టు మార్చి 19వ తేదీకి వాయిదా వేసింది. బీఆర్ఎస్ హయాం లో గవర్నర్ కోటా కింద దాసోజు శ్రవణ్, సత్యనారాయణలను నామినేట్ చేస్తూ నాటి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. మంత్రివర్గం నిర్ణయాన్ని ముఖ్యమంత్రి నాటి గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్‌కు పంపించారు. అయితే, గవర్నర్ సహేతుకమైన కారణాలు లేకుండానే, ఆ నియామకంపై నిర్ణయం తీసుకోకుండా చాలాకాలం తన వద్ద ఉంచుకొని తిరిగి వెనక్కు పంపారు. అప్పటికి రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రొఫెసర్ కోదండరాం, అమీర్‌అలీ ఖాన్ పేర్లను సిఫారసు చేసింది.దీనిపై అప్పుడే డాక్టర్ దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు.

# తీర్పుల్లో జాప్యం ఓ రుగ్మత

### వాదనలు పూర్తయ్యాక వాయిదాలా?

### సుప్రీంకోర్టు అసంతృప్తి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:**

హైకోర్టుల్లో వాదనలన్నీ విన్న తరువాత జడ్జిలు తీర్పులను నెలల తరబడి వాయిదా వేస్తుండడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. దీన్ని 'గుర్తించదగ్గ రుగ్మత'గా అభివర్ణించింది. ఝార్ఖండ్ హైకోర్టు డిసెంబరు నాలుగో తేదీన ఓ రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేసినా అందుకు సంబంధించిన తీర్పును మాత్రం ఇంతవరకు వెలువరించలేదు. దీనిపై దాఖలైన వ్యాజ్యంపై ప్రధాన జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. సీజేఐ స్పందిస్తూ 'జడ్జీల్లో కొందరు తీవ్రంగా శ్రమించి 10-15 కేసులపై విచారణ జరుపుతారు. తీర్పులను వాయిదా వేస్తారు. ఇంకొందరు విచారణ జరిపినా తీర్పులు మాత్రం ఇవ్వరు. మరికొందరు ఉంటారు...వాదనలు పూర్తి చేసినా తదుపరి విచారణ ఉందంటూ కేసును వాయిదా వేస్తారు. ఇది గుర్తించదగ్గ రుగ్మత. న్యాయ వ్యవస్థకు సవాలులాంటిది. దీన్ని అరికట్టాల్సి ఉంది. ఈ సమస్యపై త్వరలో జరగనున్న హై



కోర్టు ప్రధాన న్యాయమూర్తుల సమావేశంలో చర్చిస్తాం' అని పేర్కొన్నారు. ప్రస్తుత కేసులో వచ్చే వారం చివరిలోగా తీర్పును వెల్లడించాలని ఆదేశించారు.

### ఏడేళ్లలో 7,400 మంది

## నక్సలైట్ల అరెస్టు : కేంద్రం

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 3:** గత ఏడేళ్లలో 7,400 మందికి పైగా నక్సలైట్లను అరెస్టు చేశామని, 5,880 మంది సరెండర్ అయ్యారని కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో వెల్లడించింది. గత దశాబ్దన్నర కాలంలో వామపక్ష తీవ్రవాద ప్రేరేపిత హింస ఘటనలు 88 శాతం తగ్గుముఖం పట్టాయని పేర్కొంది. 2010లో 1,936 ఘటనలు చోటుచేసుకోగా, 2025లో 234 మాత్రమే జరిగాయని తెలిపింది. ఈ మేరకు హోంశాఖ సహాయ మంత్రి




నిత్యానంద్ రాయ్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. భద్రతా బలగాలు 2025లో 364 మంది నక్సలైట్లను హతమార్చాయని, 1,022 మందిని అరెస్టు చేశాయని, 2,337 మంది సరెండర్ అయ్యారని తెలిపారు.

### గుడులు, ఆస్పత్రులు, బడుల వద్ద

## 'నాన్‌వెజ్' వద్దు

**విధానం రూపొందించాలని హైకోర్టు సూచన**



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 :**

ఆలయాలు, విద్యా సంస్థలు, ఆస్పత్రుల నుంచి 100 మీటర్లలోపు మాంసం, నాన్‌వెజ్ ఆహార పదార్థాలు విక్రయించకుండా ఓ విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. భక్తుల మనోభావాలు, ప్రశాంతత, పరిశుభ్రత, శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని మార్గదర్శకాలు తయారు చేయాలని మున్సిపల్, హోంశాఖ ముఖ్య కార్యదర్శులకు స్పష్టం చేసింది. మాంసం విక్రయ కేంద్రాల ప్రారంభానికి సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) పొందాలనే నిబంధనను చేర్చాలని సూచించింది. నాలుగు వారాల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపింది. హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లో తన వ్యాపారాన్ని జీహెచ్ఎంసీ ఖైరతాబాద్‌జోన్ డిప్యూటీ కమిషనర్, నాంపల్లి పీఎస్ ఎస్‌హెచ్‌వో అడ్డుకోవడాన్ని సవాల్ చేస్తూ మహారాష్ట్రకు చెందిన బిపిన్ రాందాస్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఈ అంశంపై మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించారు.

# అక్రిడేషన్

# యూనివర్సిటీ పట్టానా?

- అక్రిడేషన్ అనేది రాయితీ కార్డు మాత్రమే
- జర్నలిస్టులని గుర్తించే పట్టా కానే కాదు
- నిజాలు రాసేవారంతా జర్నలిస్టులే
- చిన్నపెద్ద అనేది సిండికేట్ల సృష్టి
- జర్నలిస్టు ఔనో కాదో తేల్చాల్సింది పత్రిక ఎడిటర్లు,యాజమాన్యాలే

4










ఓ పత్రికకు లేదా మీడియాకు ఎవరు రిపోర్టర్లుగా ఉండాలనేది నిర్ణయించేది ఆ పత్రిక ఎడిటర్ లేక యాజమాన్యమే. అంతే తప్ప మరే వ్యక్తో వ్యవస్థో, అధికారికో జర్నలిస్టులను గుర్తించే హక్కు లేదు. ఎవరు జర్నలిస్టు? ఎవరు నకిలీ? అనేది ప్రశ్న వేయాల్సి వస్తే నిజాలు రాసేవారంతా పాత్రికేయులే. సామాజిక స్పృహ ఉండి ప్రజాసమస్యల మీద స్పందించి కలం పట్టేవారంతా ముమ్మాటికీ నిఖార్సయిన పాత్రికేయులే. ఇలాంటివారికి అక్రిడేషన్‌తో సంబంధం లేదు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తీసుకుంటే ఎక్కడ తమ రాతల్లో పక్షపాతానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో అక్రిడేషన్‌కి దరఖాస్తు చేయనివారు ఇప్పటికీ ఎందరో గొప్ప పాత్రికేయులు ఉన్నారు. దశాబ్దాల పాటు కలాన్ని నమ్ముకున్న ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేస్తూ సొంత మీడియాలు ఏర్పాటు చేసుకున్న సీనియర్ పాత్రికేయులు ఎందరికో నేటికీ అక్రిడిటేషన్లు లేవు. అంటే వీరందరికి అక్రిడేషన్లు లేవు కావున వీరంతా జర్నలిస్టులు కాదని, వారంతా నకిలీ విలేకర్లని చెప్పడం నిజంగా సిగ్గు చేటు.

### ఫిరాయింపుపై

## నేడు కడియం విచారణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 :** పార్టీ ఫిరాయించిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సంబంధించి బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ విచారణ చేపట్టనున్నారు. శాసనసభలోని స్పీకర్ కార్యాలయంలో నేడు (బుధవారం) ఉదయం విచారణ జరగనున్నది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున ఫిర్యాదు చేసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందకు, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే కడియం శ్రీ హరికి స్పీకర్ సమాచారం పంపించారు.

## టికెట్లను అమ్ముకుంటారా..?

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట కార్యకర్త ఆగ్రహం**



**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 3:**

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీ టికెట్లను అమ్ముకుంటున్నట్లు వ్యవహరిస్తుందని బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త దాసరి సంజీవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. పార్టీకి సంబంధం లేని వ్యక్తులకు టికెట్లు ఇస్తున్నారని మండిపడ్డాడు. 40 ఏండ్లుగా పార్టీకి సేవలందించిన మహమ్మద్ అఫ్జల్‌కు పార్టీ బి ఫామ్ టికెట్ ఇవ్వకపోవడం వెనక అంతర్యమేమిటి అని ప్రశ్నించారు. మందమర్రిలో ఉంటున్న వ్యక్తికి టికెట్ ఎట్లా కేటాయిస్తారని నిలదీశారు. డబ్బు టికెట్లను అమ్ముకుంటున్నారని ఆరోపించారు.4 వ వార్డులో టికెట్ ఆశించిన తమ కుటుంబానికి కూడా అధిష్టానం అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మంథని మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి మృతి

**మంథని, ఫిబ్రవరి 3:**

మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి(80) అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లికి చెందిన రాంరెడ్డి కొద్దిరోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. రాంరెడ్డి మృతిపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సంతాపం వ్యక్తం చేశారు. రాంరెడ్డి సుధీర్ఘకాలంపాటు ఖమ్మంపల్లి సర్పంచ్‌గా, ముత్తారం ఎంపీపీగా పని చేశారు.టీడీపీలో చేరిన ఆయన 1994లో



అప్పటి స్పీకర్ శ్రీపాదరావుపై విజయం సాధించి 1999 వరకు ఎమ్మెల్యేగా పనిచేశారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో తన కుమారుడు సునీల్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ రాకపోవడంతో బీజేపీలో చేరారు.

## నేడు మహబూబ్‌నగర్‌కు నితిన్ నబీన్ రాక

### బీజేపీ ఉమ్మడి జిల్లా కార్యకర్తలతో సమ్మేళనం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 :**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ న బీన్ బుధవారం మహబూబ్‌నగర్‌కు రానున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా కు చెందిన బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నాయకులతో జరిగే సమ్మేళనంలో ఆయన పాల్గొంటారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారు. అదే విధంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చిస్తారు. మునిసిపల్ ఎన్నికల వేళ, బీజేపీ పగ్గాలు చేపట్టిన తర్వాత తొలిసారిగా నబీన్ తెలంగాణలో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పర్యటన పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్‌రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు.




# విద్యాలయాల్లో అభివృద్ధిపనులను త్వరితగతిన పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 3:**

బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలుచోట్ల విద్యాలయాల్లో జరుగుతున్న నూతన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ విద్యాలయంలో జరుగుతున్న భవన నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. వంటశాలతో పాటు ఇతర నిర్మాణ పనులను కూడా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాలయంలో చేపడుతున్న భోజనశాలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. రేగుల గూడ గ్రామంలో ఆశ్రమ బాలుర పాఠశాలను సందర్శించే అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు.






## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహం



**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 2:**

జిల్లాలోని 10 వ తరగతి విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ముందు వరుసలో నిలుస్తుందని పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మంచిర్యాల బ్రాంచ్ మేనేజర్ పేట ప్రసాద్‌లు అన్నారు. మండలంలోని పొన్నారం జిల్లా పరిషత్ పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "మిషన్ టెన్త్ క్లాస్" "చదువుకో తెలంగాణ" వాల్ పోస్టర్‌లను మంగళ వారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతు న్న 10 వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రీ రా మ్ ఇన్సూరెన్స్ సంస్థ 2.26 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి లో మొదటి ర్యాంక్ సాధించిన వారికి 5 లక్షలు, 2 వ స్థానం సాదించిన వారికి 3 లక్షలు, జిల్లా టాపర్ కు 2 లక్షలు, నియోజక వర్గం టాపర్‌కు 1 లక్ష, మండల టాపర్ కి 10 వేలు అందించడం జరుగుతుందన్నారు. పొన్నారం పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించి 5 లక్షల బహుమతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ రాఫెల్ రెడ్డి, ఆదిల్ పేట సర్పంచ్ నేందుగురి పు న్నం, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్ మెంట్ ఆఫీసర్ శెట్టి సత్యనారాయణ, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గౌరవ జిల్లా అధ్యక్షులు ఈద లింగయ్య,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తా

**మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం. సూరిబాబు**

**బెల్లంపల్లిలో రచ్చకెక్కిన టికెట్ల లొల్లి**

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 3:**

కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు స్పష్టం చేశారు. మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పని చేసిన కార్యకర్తలకు బీ ఫామ్‌లు అందించకుండా, పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వ్యక్తులకు బీ ఫామ్ టిక్కెట్లు ఇచ్చిందని ఆవేదన వెళ్ళగక్కారు. పార్టీ కోసం ముందు నుండి పనిచేసి ఎమ్మెల్యే వినోద్ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలకు మొండిచేయి చూపడం తనను తీవ్రంగా బాధిస్తుందని వెల్లడించారు. బి ఫామ్ ల కేటాయింపు వ్యవహారాన్ని డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని దొంగలకు టికెట్లు కేటాయించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా పోటీ చేయనని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో తాను చూపిస్తానంటూ బయటికి వెళ్లిపోయారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో బీఫామ్‌ల వ్యవహారం రచ్చకెక్కింది.



## కేంద్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి నిర్లక్ష్యం

**-టీవీజేఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ -**

**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 2:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, విద్యార్థుల భవిష్యత్తును పక్కన పెట్టి, విద్యారంగాన్ని కార్పొరేట్ లాభాల దిశగా నడిపించే విధంగా ఉందని తెలంగాణ జన సమితి విద్యార్థి విభాగం, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 53 లక్షల కోట్లకు పైగా మొత్తం బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయింపులు అత్యంత తక్కువగా ఉండటం ఆందోళనకరమన్నారు. బడ్జెట్‌లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించడం విద్యపై నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని ఆయన విమర్శించారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ, యువతకు ఉపాధి కల్పించే స్పష్టమైన కార్యాచరణ ఈ బడ్జెట్‌లో కనిపించడం లేదన్నారు. ప్రతి సం, రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో ఉందన్నారు. నిత్యావసర వస్తువుల పై జీఎస్టీ భారాన్ని తగ్గించకపోవడం వల్ల సామాన్య ప్రజలపై మరింత ఆర్థిక భారం పడుతోంద న్నారు. వికసిత్ భారత్ నినాదాలకు విరుద్ధంగా, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు మౌలిక వసతుల కొరత, అధ్యాపకుల ఖాళీలతో ఇబ్బందులు పడుతున్నా, వాటి అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నూతన విద్యా విధానంలో ఉన్న లోపాలపై ఇప్పటికీ స్పష్టత లేదని తెలిపారు. రాష్ట్ర విభజన హామీల ప్రకారం రాష్ట్రానికి కేటాయించాల్సిన, ఐఐటి, ఐఐఎం, జాతీయ విద్యాసంస్థలు, నవోదయ పాఠశాలల ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తెలంగాణ పట్ల వివక్షను సూచిస్తోందన్నారు. ఈ బడ్జెట్ విద్యార్థి, నిరుద్యోగ యువత ఆకాంక్షలకు పూర్తిగా వ్యతిరేక మని, విద్యారంగానికి తగిన నిధులు కేటాయిస్తూ బడ్జెట్‌ను పునఃసమీక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.



# వీడిన ఉత్కంఠ

## అభ్యర్థులను ప్రకటించిన ప్రధాన పార్టీలు

### టికెట్ దక్కని సిట్టింగ్ అభ్యర్థులు ఒంటరిగా బరిలోకి

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 3:**

గత కొద్ది రోజులుగా బెల్లంపల్లి మున్సిపల్ లో ప్రధాన పార్టీల నాయకుల్లో కౌన్సిలర్ పదవి కోసం పోటీలో ఉండేందుకు జరుగుతున్న బి ఫాం టికెట్ల ఉత్కంఠకు మంగళవారం సాయంత్రంతో తెర పడినట్లయింది. 34 వార్డుల్లో పోటీలో నిలిచే ఆశావహులు పార్టీల కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తు అది నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు నడిపారు. ప్రధాన కాంగ్రెస్ పార్టీలో బి ఫామ్ లు ప్రకటించేందుకు అధిష్టానం మల్లాగుల్లాలు పడడంతో వార్డుల్లో టికెట్ ఆశిస్తున్న నాయకుల మధ్య ఉత్కంఠ భరితమైన వాతావరణం చోటు చేసుకుంది. ఒకటి రెండు చోట్ల ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిరుత్సాహానికి గురయ్యారు. బి ఆర్ ఎస్ కట్టర్ లు గా వ్యవహరించిన పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తమకు బి ఫామ్ దక్కకపోవడంతో చిన్నబోయారు. ఇక బిజెపి బలమైన అభ్యర్థులను ఈసారి రంగంలోకి దించేందుకు సమాయత్తమై బి ఫామ్ లు ప్రకటించింది. రాజకీయ పరిస్థితులను అంచనా వేసి అధిష్టానం బీఫామ్ ప్రకటించకున్న పోటీలో నిలువాలన్న నిర్ణయం తీసుకున్న ప్రధాన పార్టీల నాయకులు వ్యూహాత్మ కంగా స్వతంత్ర అభ్యర్థులుగా నామి నేషన్లు వేసి ఎన్నికల బరిలో నిలిచేం దుకు సిద్ధమయ్యారు. బి ఫామ్ లు దక్కితే ప్రధాన పార్టీల నుండి పోటీలో నిలిచేలా, బి ఫామ్ దక్కకుంటే స్వతంత్రంగా పోటీలో నిలిచేలా తమ ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి లు వార్డుల్లో పోటీలో ఉంచే అభ్యర్థులను ఖరారు చేసి మంగళవారం సాయంత్రం ప్రకటించింది. దీంతో బి ఫామ్ లను దక్కించుకునేందుకు వార్డుల్లో వారం రోజులుగా నడిచిన రాజకీయ ఉత్కంఠకు తెర పడింది.

**... అభ్యర్థులు వీరే**

.........................

1 వార్డు నుండి మాదరి లక్ష్మి (కాంగ్రెస్), కొయ్యడ ప్రసన్న (బీ ఆర్ ఎస్),2 వార్డు నుండి గోమాస ప్రవీణ్ కుమార్ (కాంగ్రెస్), సబ్బని అరుణ్ ( బీ ఆర్ ఎస్), పట్టి వెంకటకృష్ణ (బిజెపి),3 వ వార్డు నుండి పోరండ్ల సత్యవతి (కాంగ్రెస్), లక్కాకుల సౌజన్య ( బీ ఆర్ ఎస్),4 వ వార్డు నుండి పంగ శాంత (కాంగ్రెస్), ఈట కమల ( బీ ఆర్ ఎస్), ఎనగందుల మౌనిక (బిజెపి),5 వ వార్డు నుండి పి. పరమేష్ (కాంగ్రెస్), గోగర్ల స్వప్ (బీ ఆర్ ఎస్), సముద్రాల సుధాకర్ (బిజెపి),6 వ వార్డు నుండి దుబాసి వెంకటస్వామి (కాంగ్రెస్), సల్ల కృష్ణవేణి ( బీ ఆర్ ఎస్), ఉప్పు లక్ష్మి (బిజెపి),7 వ వార్డు నుండి దావ స్వాతి (కాంగ్రెస్), ఆరె వరలక్ష్మి (బీ ఆర్ ఎస్),8 వ వార్డు నుండి ఎండి నిజాముద్దీన్ (కాంగ్రెస్), అబ్దుల్లా నయీమ్ (బీ ఆర్ ఎస్), గోలి శ్రీనివాస్ (బిజెపి),9 వ వార్డు నుండి రొడ్డ శారద (కాంగ్రెస్), కాంపల్లి రాజం (బీ ఆర్ ఎస్), బాగ్ మోహన్ (బిజెపి), 10 వ వార్డు నుండి డీ కొండ పద్మ (కాంగ్రెస్), టుడే మల్లమ్మ (బీ ఆర్ ఎస్), సుక్క సరిత (బిజెపి),11 వార్డు




నుండి గాలి సుమలత (కాం గ్రెస్), సంధ్యా రజిని (బీ ఆర్ ఎస్), గుర్రం శ్రావణి (బిజెపి),12 వ వార్డు నుండి జరుపుల లక్ష్మి (కాంగ్రెస్), తిరుమల వాసు (బీ ఆర్ ఎస్), భుక్య రాజు (బిజెపి),13 వార్డు నుండి బండి ఉమ (కాంగ్రెస్),డి. రాజ్ కుమార్ (బీ ఆర్ ఎస్),14 వ వార్డు నుండి ముక్కెర సోమశేఖర్ (కాంగ్రెస్), ఆసాది మధుకర్ (బి ఆర్ ఎస్), కల్లేపల్లి నవీన్ (బిజెపి),15 వ వార్డు నుండి చింతల వసంత (కాంగ్రెస్), రామగిరి మాధవి (బి ఆర్ ఎస్),16 వ వార్డు నుండి రేగుంట రమాదేవి (కాంగ్రెస్), కత్తి శ్రీనివాస్ (బీ ఆర్ ఎస్), కోయిల్ కార్ గోవర్ధన్ (బిజెపి),17 వ వార్డు నుండి రాగం శెట్టి సత్యనారాయణ (కాంగ్రెస్), రాపల్లి విజయ్ కుమార్ (బి ఆర్ ఎస్),18 వ వార్డు నుండి తస్లీమా సుల్తానా (కాంగ్రెస్), బత్తుల అనిత (బి ఆర్ ఎస్), రచ్చ స్వప్న (బిజెపి),19 వ వార్డు నుండి కాంపల్లి దయామని (కాంగ్రెస్), షేక్ షామీం (బి ఆర్ ఎస్),20 వ వార్డు నుండి మత్తమారి సరస్వతి (కాంగ్రెస్), తాండ్ర స్రవంతి (బి ఆర్ ఎస్), దార రాజేష్ (బిజెపి), 21 వ వార్డు నుండి ఎలుక ఆకాష్ (కాంగ్రెస్), రాజనాల రమేష్ (బీ ఆర్ ఎస్),22 వార్డు నుండి ఆకుల లలిత (కాంగ్రెస్), అడ్డూరి ప్రవళిక (బీ ఆర్ ఎస్),23 వ వార్డు నుండి జంగం కల్పన (కాంగ్రెస్), మాడుసుల శృతి ( బీ ఆర్ ఎస్), నిట్ట అరుణ సుందరి (బిజెపి),24 వ వార్డు నుండి దామెర విజయలత (కాంగ్రెస్), కొత్తూరు వరలక్ష్మి (బి ఆర్ ఎస్),25 వ వార్డు నుండి కంకటి ప్రణీత (కాంగ్రెస్), డి. స్వరూప (బి ఆర్ ఎస్),26 వ వార్డు నుండి ఇప్ప కుమారస్వామి (కాంగ్రెస్), రేణుకుంట్ల సరిత (బి ఆర్ ఎస్), ఇప్ప స్వామి (బిజెపి),27 వ వార్డు నుండి బేతి శ్రావణ్ కుమార్ (కాంగ్రెస్), బైరం రాజేందర్ (బీ ఆర్ ఎస్), గంగార రమేష్ (బిజెపి),28 వ వార్డు నుండి చిప్ప అర్చన (కాంగ్రెస్), గద్దల ధర్మేందర్ (బి ఆర్ ఎస్), గాండ్ల మహేష్ (బిజెపి),29 వ వార్డు నుండి మేడి పున్నం చందు (కాంగ్రెస్), రాజు లాల్ యాదవ్ (బి ఆర్ ఎస్), కోడి రమేష్ (బిజెపి),30 వ వార్డు నుండి గెల్లి విజయలక్ష్మి (కాంగ్రెస్), ఎండి జరీనా (బీ ఆర్ ఎస్), ఎర్రోజు స్రవంతి (బిజెపి),31 వ వార్డు నుండి గెల్లి సంధ్య (కాంగ్రెస్), బండారి స్రవంతి (బి ఆర్ ఎస్),32 వ వార్డు నుండి నీలి హారిక (కాంగ్రెస్), దేవ రజిత (బి ఆర్ ఎస్),33 వ వార్డు నుండి బండి రజిత (కాంగ్రెస్), మోతె స్రవంతి (బి ఆర్ ఎస్),34 వ వార్డు నుండి గడ్డం కవిత (కాంగ్రెస్), గోలి సదానంద్ (బి ఆర్ ఎస్), కొక్కుల రామ్మూర్తి (బిజెపి)లు పార్టీ బీ ఫామ్ లు దక్కించుకొని మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్నారు.

# బెల్లంపల్లి కేవీకేలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 3:**

బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం కింద జిల్లాలోని మంచిర్యాల, కాసిపేట మండలాలు మినహా అన్ని మండలాల నుండి కృషి సకీలను ఎంపిక చేసి వారికి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులతో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని తీసుకు వచ్చిందని రైతులకు తెలిపారు. ప్రతి మండలం లోని ఒకటి లేదా రెండు గ్రామాల నుండి రైతులను ఎంపిక చేసి ప్రకృతి సేద్య గ్రామంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కృషి సఖిగా శిక్షణ పొందుతున్న మహిళలు పూర్తి బాధ్యత తీసుకొని ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలని సూచించారు. నేల ఆరోగ్యం కాపాడుతూ పెట్టుబడులను తగ్గించుకుంటూ నాణ్యమైన పంటలను పండించి అధిక ఉత్పత్తుల దిశగా ముందుకు సాగాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతూ ఫిబ్రవరి 3 నుండి 7 వరకు ప్రకృతి వ్యవసాయంపై ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పొందిన మహిళలు వారి సొంత గ్రామాలలో రైతులకు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పిస్తారని తెలిపారు. బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసూన మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించి రసాయన ఎరువులు, పురుగు మందులను వాడుతున్నారని, ఈ సమస్యను అధిగమించేందుకే కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం పథ కాన్ని అందుబాటులోకి తెస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం




లో హాజీ పూర్ ఎఫ్ పి ఓ సభ్యులు గోనే శ్యాంసుందర్రావు, ప్రకృతి వ్యవసాయ రైతు ప్రతాప్, శంకర్, ఫార్మర్ మా స్టర్ ట్రైనర్ గోనే సతీష్, కె వి కె శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రియాసుగంధి, డాక్టర్ స్రవంతి, మంచిర్యాల ఏ డి ఏ కృష్ణ, బెల్లంపల్లి ఏ డి ఏ రాజ నరేందర్, డి ఎ వో ఆఫీస్ టెక్నికల్ ఏ డి ఏ గోపి, బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్ తో పాటు 40 మంది కృషి సఖీలు పాల్గొన్నారు.

# సేవా సమితి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 2:**

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్ కోరారు. మంగళవారం ఏరియాలో సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, రామకృష్ణ పూర్ లోని బ్యూటీషియన్ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతులు ముగించుకున్న ప్రతి ఒక్కరు స్వయం ఉపాధి పొంది, ప్రతి ఒక్కరికి మార్గ దర్శకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణలు పాల్గొన్నారు.

ప్రభుత్వం చెబుతున్నట్లుగా అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు అని చెప్పడాన్నే గొప్ప నిర్ణయంగా కొద్దిసేపు అనుకుందాం.మరి ఆ మీడియాలు, అక్రిడేషన్లు ఉన్న పత్రికలు చేస్తున్నదేంటి? అన్ని తప్పుడు వార్తలు,బురద జర్నలిజమే కదా?

అమెరికా అధ్యక్షుడిగా ఉండటంకన్నా ఓ పత్రికకు సంపాదకుడిగా ఉండటమే గౌరవంగా భావిస్తానని ఆ దేశ మాజీ అధ్యక్షులు ఒకరు అన్నారంటే పత్రికా వ్యవస్థకున్న గొప్పదనం ఏంటో తెలిసిపోతుంది. ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు మరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది.

# అక్రిడేషన్ యూనివర్సిటీ పట్టానా?

- అక్రిడేషన్ అనేది రాయితీ కార్డు మాత్రమే
- జర్నలిస్టులని గుర్తించే పట్టా కానే కాదు
- నిజాలు రాసేవారంతా జర్నలిస్టులే
- చిన్నపెద్ద అనేది సిండికేట్ల సృష్టే
- జర్నలిస్టు ఔనో కాదో తేల్చాల్సింది పత్రిక ఎడిటర్లు,యాజమాన్యాలే







**అమెరికా** అధ్యక్షుడిగా ఉండటంకన్నా ఓ పత్రికకు సంపాదకుడిగా ఉండటమే గౌరవంగా భావిస్తానని ఆ దేశ మాజీ అధ్యక్షులు ఒకరు అన్నారంటే పత్రికా వ్యవస్థకున్న గొప్పదనం ఏంటో తెలిసిపోతుంది. ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు మరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియా బాధ్యతలు అనేక రకాలుగా రానురాను విస్తరించాయి. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమం నుంచి పాత్రికేయ వృత్తి అనేక రంగాలుగా విస్తరించింది. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమంలో జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉంటుందని వారి సౌకర్యార్థం ప్రజా రవాణాలో ఉచిత ప్రయాణ సౌకర్యంతోపాటు మరి కొన్ని రకాల రాయితీలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అక్రిడేషన్‌లు ప్రవేశపెట్టింది.రానురాను పాత్రికేయ వృత్తిలోకి ప్రవేశించేవారి సంఖ్య ప్రతి యేడు పెరుగుతూపోతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చే అక్రిడేషన్ల జారీకి అనేక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. అదేవిధంగా జర్నలిస్టు సంఘాల కృషితోనో లేక ఓటు బ్యాంకు రాజకీయాలతోనే రానురాను మేం అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించడంతో అక్రిడేషన్లకు బాగా గిరాకీ పెరిగింది. కొందరు నాన్ జర్నలిస్టులు కూడా డబుల్‌బెడ్‌రూంల ఆశతో అక్రిడేషన్లని అంగట్లో కొనుక్కుని రిపోర్టర్లుగా చెలామణీ అవుతున్నారనే ఆరోపణలున్నాయి. అంటే కేవలం బస్‌పాస్‌గా ఉన్న అక్రిడిటేషన్‌ని ఈ పాలకులే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని ప్రకటించడంతో అక్రిడేషన్ యూనివర్సిటీ పట్టా కన్నా ఎక్కువగా మారింది. అంటే అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అనే ప్రచారాన్ని ముమ్మరం చేయడం వెనక కుట్ర ఉంది. తమ మాట వినేవారిని, విననివారిని కూడా తమ దారికి తెచ్చుకోవడానికి అక్రిడేషన్ అనేది ఓ కంచెలా పనిచేస్తోంది. గొర్రెల మందని ఓ కంచెలో తోలినట్లుగా ఈ అక్రిడేషన్ అనే కంచెతో జర్నలిస్టులందరినీ తమ గుప్పిట్లో పెట్టుకోవాలని అటు పాలకులు ఇటు జర్నలిస్టు యూనియన్ల ముసుగులో ఉన్న కొందరు తాబేదార్లు ఇన్నాళ్లూ చేస్తూ వచ్చారు. అయితే రానురాను డిజిటల్ మీడియా ప్రాధాన్యత పెరిగి ప్రజల్లో మంచి ఆదరణ ఉండటంతో జర్నలిజంలో పోటీ ఏర్పడింది. ఎక్కడ తమకు ఆదరణ దక్కకుండా పోతుందనో లేక తమ మాట వినకుండా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారో కారణంతో అటు పాలకులు, ఇటు కొందరు సిండికేట్ జర్నలిస్టులు ఈ క్రమంలో డిజిటల్ మీడియా మీద విషం కక్కుతూ వస్తున్నారు.

అయితే డిజిటల్ మీడియా వేదికలో కొందరు జర్నలిజం ముసుగేసుకున్న వ్యక్తులు జర్నలిజం కట్టుబాట్లను, విలువలను తుంగలో తొక్కి విశృంఖలంగా ప్రవర్తిసు న్నారు. గౌరవ స్థానంలో ఉన్న వ్యక్తులు, పార్టీల నేతలపై నిత్యం సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ పాత్రికేయ వృత్తికి తీరని మచ్చను తెచ్చిపెడుతున్నారు. ఇలాంటి వ్యవహారాన్ని ఉపేక్షించరాదు. అయితే ఇలాంటి కొందరు సూడో జర్నలిస్టులు చేసే పనికి మొత్తం పాత్రికేయ వృత్తినే అగౌరపరుస్తూ పాలకులు, అధికారుల వ్యవహరించడం తగదు. అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టని అక్రిడేషన్ లేకుండా వాహనాలపై ప్రెస్ అని స్టిక్కర్లు వేసుకునే పాత్రికేయులుపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం విచిత్ర పరిణామమే కాదు పూర్తిగా ఖండించాల్సిన వ్యవహారమే. ఓ పత్రికకు లేదా మీడియాకు ఎవరు రిపోర్టర్లుగా ఉండాలనేది నిర్ణయించేది ఆ పత్రిక ఎడిటర్ లేక యాజమాన్యమే. అంతే తప్ప మరే వ్యక్తో వ్యవస్థో, అధికారికో జర్నలిస్టులను గుర్తించే హక్కు లేదు. ఎవరు జర్నలిస్టు? ఎవరు నకిలీ? అనేది ప్రశ్న వేయాల్సి వస్తే నిజాలు రాసేవారంతా పాత్రికేయులే. సామాజిక స్పృహ ఉండి ప్రజాసమస్యల మీద స్పందించి కలం పట్టేవారంతా ముమ్మాటికీ నిఖార్సయిన పాత్రికేయులే. ఇలాంటివారికి అక్రిడేషన్‌తో సంబంధం లేదు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తీసుకుంటే ఎక్కడ తమ రాతల్లో పక్షపాతానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో అక్రిడేషన్‌కి దరఖాస్తు చేయనివారు ఇప్పటికీ ఎందరో గొప్ప పాత్రికేయులు ఉన్నారు. దశాబ్దాలపాటు కలాన్ని నమ్ముకున్ని ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేస్తూ సొంత మీడియాలు ఏర్పాటు చేసుకున్న సీనియర్ పాత్రికేయులు ఎందరికో నేటికీ అక్రిడిటేషన్లు లేవు. అంటే వీరందరికి అక్రిడేషన్లు లేవు కావున వీరంతా జర్నలిస్టులు కాదని, వారంతా నకిలీ విలేకర్లని చెప్పడం నిజంగా సిగ్గుచేటు. ఇలాంటి ప్రకటనలు ఇస్తున్న ప్రభుత్వం, అధికారుల చర్యలు అవివేకమైనవి. జర్నలిస్టు కావడానికి చదువుతోపాటు ఎలాంటి సర్టిఫికెట్లు అవసరం లేదు. పీహెచ్‌డీ పట్టా ఉన్నవారు బాగా రాయ గలరు అనేది వట్టి మాటే.జర్నలిజంలో మెళకువలు,సమాజాన్ని చదవగలిగే నిబద్ధత ఉన్నవారు ఎందరో గొప్ప జర్నలిస్టులుగా రాణించారు. చరిత్ర సృష్టించారు. అందుకే నిజాయితీ, నిబద్ధత, సామాజిక స్పృహ ఉన్నవారంతా కలం యోధులే. పనిచేస్తున్న వేదికలు చిన్నవా పెద్దవా? అనే తేడా జర్నలిస్టుగా గుర్తింపునకు సూచిక కాదు.పెద్ద మీడియాలు,అక్రిడేషన్లు ఉన్నవారంతా గొప్ప జర్నలిస్టులని,మిగతావరు నకిలీలు అనే వాదన పూర్తిగా అనైతికం.నిజానికి రంగులు,హంగులు అవసరం లేదు. నిజాలు రాసేవారంతా గొప్ప పాత్రికేయులే. వృత్తి ధర్మంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీనే అక్రిడిటేషన్. అక్రిడేషన్‌కు ఇంతకు మించి విలువ లేదు. అంతకన్నా చెల్లుబాటు లేదు. అయితే అక్రిడేషన్ అంటే జర్నలిజం పట్టాగా పేర్కొంటూ ప్రభుత్వమే రాజ్యాంగ స్ఫూర్తిని, పత్రికా స్వేచ్ఛను కాలరాసే చర్యలకు పూనుకోవడం దుర్మార్గం. ఇలాంటి పోకడ ప్రజాస్వామ్యాన్నే ప్రమాదంలో పడేసే వ్యవహారంగా ఉన్నది. తాజాగా రేవంత్ సర్కార్ అక్రిడేషన్ ఉన్నవారు మాత్రమే వాహనాలపైన ప్రెస్ అనే స్టిక్కర్లు వేసుకోవాలనే నిబంధన తేవడం కలకలం రేపుతోంది.ఈ ప్రకటన జర్నలిస్టు వర్గాల్లో అంతరాలను సృష్టించే చర్యగా ఉంది. అక్రిడిటేషన్ లేకుండా ఫీల్డ్ వర్క్ చేసే వారు పాత్రికేయులు కాదని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లాలో కొందరు అధికారులు ప్రకటిస్తున్నట్లుగా జర్నలిస్టు వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.అయితే నకిలీ జర్నలిస్టులను, బ్లాక్‌మెయిలర్లను కట్టడి చేయవల్సిందే. దానికి సరియైన పరిష్కార మార్గాలను అన్వేషించాలే తప్ప అక్రిడేషన్ అనే భూతాన్ని ముందుకు తీసుకురావడం అభ్యంతరకరం.జర్నలిజం ముసుగులో రాజకీయాలు నెరిపే వ్యవహారంతో నిజంగా నిఖార్సయిన జర్నలిజానికి ఇబ్బందికర పరిస్థితులే ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని కాదనలేం. అయితే ఎవరో కొందరు సూడో జర్నలిస్టులు చేసే అనైతిక వ్యవహారాలతో మొత్తం పాత్రికేయ వృత్తినే కించపర్చడం, కట్టడి చేయాలని చూడటం పాత్రికేయ వృత్తికి గొడ్డలిపెట్టువంటిదే. ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసే చర్యలే. అయితే ఎలాంటి అర్హతలు లేకపోయినా అక్రిడేషన్ ఉంటే నిజమైన జర్నలిస్టు అని ఎవరైనా చెప్పగలరా? అక్రిడేషన్ ఉంటే ఎలాంటి నైతిక విలువలు లేకుండా పాత్రికేయ వృత్తిలో కొనసాగవచ్చా? అక్రిడేషన్ ఉంటే హెల్మెట్ లేకున్నా వాహనాలు నడపవచ్చా? అలా ప్రయాణించే సందర్భంలో ప్రమాదవశాత్తు కిందపడితే గాయాలు కావా? రక్తం కారదా? అక్రిడేషన్ ఉంటే ప్రభుత్వాలు,నేతల మీద దుష్ప్రచారాలు చేయవచ్చా? అక్రిడేషన్ ఉన్నవారు రాసేదంతా నిజమేనా? ఇలా అనేక ప్రశ్నలకు నేటి పాలకులు, అధికారులు సమాధానం చెప్పాలి. అలా చెప్పినప్పుడే అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టని లేకుంటే నకిలీ అని ప్రకటించే హక్కు ఉంటుంది. లేదంటే తమకు కొరకరాని పాత్రికేయులని అంతమొందించడానికి కొన్ని యూనియన్లు,ప్రభుత్వం కల్సి చేస్తున్న కుట్రగా మాత్రమే చూడాల్సి ఉంటుంది. ఇదంతా ఒక ఎత్తయితే ఓ పత్రికనో లేక యుట్యూబ్‌నో లేక వెబ్‌సైట్‌నో నిర్వహించాలంటే కొన్ని అనుమతులు ఉంటాయి. అవేమీ క్లిష్టమైనవేమీ కావు. ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న పత్రికా రంగానికి అమితమైన స్వేచ్ఛ ఉన్నది. అయితే స్వేచ్ఛ పేరిట అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకోవడానికి దానికి సంబంధించిన చట్టాలున్నాయి. అంతే తప్ప ఎవరో ఒకరిని ఇరుకున పెట్టడానికో, అంతమొందించడానికో మొత్తం పాత్రికేయ వృత్తినే కట్టడి చేసే హక్కు అటు పాలకులు ఇటు అధికారులకు లేదు. అలా ఉందని భావించాలని చూస్తే అంతకన్నా మూర్ఖత్వం, అవివేకం మరొకటి ఉండదు. ప్రతి వ్యవస్థలో మంచీ చెడు ఉన్నట్లు పాత్రికేయంలో కూడా మంచీ చెడు ఉన్నాయి. ఆ విషయాన్ని మరిచి అక్రిడేషన్లు అనే రాయితీ కార్డును ఉపయోగించి మొత్తం పాత్రికేయ వృత్తినే భయాందోళనలకు గురిచేస్తామని చూడటం అప్రజాస్వామికమే. ఈ వ్యవహారాన్ని ఏ పాత్రికేయుడు, ప్రజాస్వామ్యవాదులు హర్షించరు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి ఇటీవల ఇచ్చిన ప్రకటనను వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అక్రిడేషన్ ఉన్న పెద్ద మీడియాలు చేస్తున్నదేంటి?

ప్రభుత్వం చెబుతున్నట్లుగా అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు అని చెప్పడాన్నే గొప్ప నిర్ణయంగా కొద్దిసేపు అనుకుందాం.మరి ఆ మీడియాలు,అక్రిడేషన్లు ఉన్న పత్రికలు చేస్తున్నదేంటి? అన్ని తప్పుడు వార్తలు, బురద జర్నలిజమే కదా? ఇటీవలే ఐఏఎస్ అధికారి,మంత్రుల వ్యవహారంలో తప్పుడు కథనం ప్రసారం చేశారంటూ ప్రభుత్వమే ఈ పెద్ద అక్రిడేషన్ ఉన్న మీడియా మీద కేసు నమోదు చేసి అక్రిడేషన్ ఉన్న పెద్ద జర్నలిస్టులను అరెస్ట్ చేసింది కదా? మరి ఇక్కడ అక్రిడేషన్‌కి నైతికతకు సంబంధం లేదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదా? అలాగే ఇటీవల ఓ దమ్మున్న మీడియా అని గొప్పలు చెప్పుకునే ఓ పెద్ద మీడియా రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలకు దగ్గర మీడియా అని చెప్పుకునే మీడియా డిబేట్‌లో ఓ ఎమ్మెల్సీని ఎంత అగౌరపర్చి ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన తర్వాత క్షమించండని ప్రకటన విడుదల చేసిన సదరు మీడియాకు లెక్కలేనన్ని అక్రిడేషన్లు ఉన్నాయి.మరి అలాంటి మీడియాలో వస్తున్న వార్తలన్నీ నైతికమైనవేనా? జర్నలిజం ప్రమాణాలకు లోబడి ఉన్నవేనా? అదేవిధంగా కేటీఆర్ డ్రగ్ ఫెడలర్ అంటూ ఓ ఎంపీ చేసిన ఆరోపణలను కనీసం ఎడిట్ చేయకుండా జర్నలిజం ప్రమాణాలను మీరి ఓ అగ్రశ్రేణి మీడియాగా చెప్పుకునే సీఎం రేవంత్ పెంపుడు మీడియాకు మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించింది నిజం కాదా? మరి ఈ మీడియాకు అన్ని రాయితీలు, అన్ని అండదండలున్నాయి కదా? మరి

అమెరికా అధ్యక్షుడిగా ఉండటంకన్నా ఓ పత్రికకు సంపాదకుడిగా ఉండటమే గౌరవంగా భావిస్తానని ఆ దేశ మాజీ అధ్యక్షులు ఒకరు అన్నారంటే పత్రికా వ్యవస్థకున్న గొప్పదనం ఏంటో తెలిసిపోతుంది. ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు మరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది.

నిరూపణ కాని ఆరోపణలు యథాతథంగా ప్రచురించరాదని అలా అయిన పక్షంలో పరువు నష్టం కేసులను ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలియదా? అంటే తెలియక కాదు..కేవలం తమ వ్యతిరేక రాజకీయ నేతలకి బురద అంటించే వార్తలకు, నేతలు బూతులతో తిట్టుకున్న భాషను యథాతథంగా ప్రచురిస్తే ప్రజల్లో సదరు నేతల ప్రతిష్ఠను దిగజార్చి తమ పగను చల్లార్చుకోవచ్చనే దురుద్దేశ్యంతో నడుపుతున్న మీడియాలకు అన్ని రాయితీలు, కొట్లాది రూపాయల ప్రజల సొమ్మును ప్రకటనల రూపంలో దోచిపెట్టడమే పాలకులు చేస్తున్న పని. నిజాయితీగా, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నడుపుతున్న చిన్న చిన్న మీడియాల మీద ప్రభుత్వాలకు అక్కసుకు కారణం ఒక్కటే..ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారనే.ఇలాంటి మీడియాలను గుప్పిట్లో పెట్టుకోవాలనే దురుద్దేశ్యంతో తప్పుడు సలహాలతో ప్రభుత్వాలు అక్రిడేషన్ ఉంటేనే వాహనాల మీద ప్రెస్‌స్టిక్కర్లు వేసుకోవాలని,పెద్ద మీడియాల విలేకర్లుగా ఉంటేనే మీకు ప్రెస్ మీట్లకు ఆహ్వానాలు ఉంటాయని చెప్పడం తమ పతనాన్ని తాము తెచ్చుకోవడానికే.అక్షరాలను బంధించాలని,నిజాలని కప్పిపెట్టాలని ప్రయత్నించిన ఎందరో కాలగర్భంలో కలిసిపోయిన చరిత్రలు మరవరాదు.ప్రభుత్వాలకు,ప్రజలకు మధ్య వారధిగా పిలవబడే పాత్రికేయం ఎంత బలపడితే అంత ప్రభుత్వాలకు మేలు. పాలకుల తప్పులను నిజాయితీ ప్రచురించే మీడియాలతోనే లోపాలను సరిచేసుకునే అవకాశం ఉంటుంది.అలాంటి మీడియాలతోనే మళ్లీ ప్రభుత్వాలు ప్రజల మన్ననలను అందుకోగలవు.అంతే తప్ప నిత్యం భజన చేస్తూ అహెూ..బ్రహ్మాండం..మీరు రాజాధిరాజ..రాజ విక్రమార్క అంటూ నిజాలను,క్షేత్రస్థాయి పరిస్థితులను కప్పిపెట్టే జర్నలిస్టులు,మీడియాలను నమ్ముకుంటే ఏ పాలకులైనా మునగక తప్పదు.అందుకు రేవంత్ రెడ్డి అయినా కేసీఆర్ అయినా ఒకటే.

......................

మానసాని కృష్ణారెడ్డి
9618616110
8074124190

# పోటీకి సై అంటే సై

**డివిజన్లలో ఎన్నికల సందడి**
**టికెట్టు కోసం జోరుగా పైరవీలు**

**వరంగల్ : జనోదయ**

మున్సిపల్ ఎన్నికల్లో నేను పోటీ చేస్తానంటే నేను చేస్తానంటూ ముందుకొస్తున్న వారి సంఖ్య చాంతాడంతా ఉండేలా కనిపిస్తోంది. అయితే ఈ విషయంలో ఇప్పుడే తమ పేరు చెప్పేందుకు ఆసక్తి చూపడం లేదు. వరంగల్ నగరంలోని 66 డివిజన్లలో ఎన్నికల జాతర ప్రారంభం కానుంది. అయితే ఎవరికి వారు పోటీకి మాత్రం 'సై' అంటున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ శివనగర్ లోని 34, 35వ డివిజన్లకు కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న వారు ఎక్కువగానే ఉంటారని తెలుస్తోంది. ఇదిలావుంటే ప్రజలతో సంబంధాలు కలిగి, వివిధ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న లీడర్ల సంఖ్య వేళ్లమీద లెక్కించేలా ఉంటుంది. స్థానికంగా యువ నాయకుల కొరత తీవ్రంగా ఉంది. అయితే ఏదైనా అధికారిక కార్యక్రమం నిర్వహిస్తే ఆ సమయంలో నాయకులంమంటూ ఎవరికీ ఎప్పుడూ తెలియని, కనిపించని వ్యక్తులు కొందరు ముందుకొస్తారు. నాయకుల వలే దర్పం వెలగబెడతారు. అంతేకాదు వాళ్లు ఎవరు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించిన దాఖలాలు లేవు పైస ఖర్చు పెట్టరు. కానీ ఎవరైనా చుట్టపు చూపుగా పెద్ద నాయకులొస్తే అంతా హడావుడి చేస్తారు. ప్రజలంతా మావైపే ఉన్నారు అన్న సంకేతాలిస్తారు. కొందరు కాలర్లు ఎగరేస్తారు. ఈ దృశ్యం తరచూ పునరావృతం అవుతూనే ఉంటుందని స్థానికులు అంటుంటారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో రెండు డివిజన్లలో సందడి మొదలైంది. శివనగర్ లోని ఆ రెండు డివిజన్లు అత్యంత కీలకం. అందరి దృష్టి కూడా వాటి పైనే ఉంటుంది. ఇదిలావుంటే పార్టీ టికెట్ లభిస్తే తమ గెలుపు సాధ్యమని భావించే కొందరు కార్పొరేటర్ అభ్యర్థులు ధీమాతో ఉన్నారు. ఇందుకోసం ముందస్తుగా అన్ని విధాలా రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ముఖ్యంగా కుల, మహిళా సంఘాలను కలిసేందుకు పథకం రచిస్తున్నారు. ఇదిలావుంటే ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి చెప్పాలని వివిధ పార్టీలకు చెందిన నేతకు స్థానిక నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. అలాగే మునిసిపల్ ఎన్నికల్లో కూడా అదే తెగువ చూపాలని కోరుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ నెలకొనే అవకాశం ఉంది. కమలం పార్టీ ప్రభావం, అంతేకాకుండా నాయకులు, కార్యకర్తల హడావిడి కూడా కనిపించడం లేదు. వరంగల్‌లో నాయకగణం చుట్టపు చూపుగా కనిపిస్తారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఇదిలా ఉంటేత్వరలో నిర్వహించనున్న వరంగల్ మహా నగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) ఎన్నికలలో మేయర్ సీటును కైవసం చేసుకోవాలనే వ్యూహంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పోటాపోటీగా ముందుకెళ్లే ప్రయత్నం చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయా పార్టీల అధిష్ఠానం కూడా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసింది.



# ఆ ఇద్దరూ..! ఇద్దరే...!

**ఏళ్లు గడుస్తున్నా అక్కడే**
**పదోన్నతులు డోంట్ కేర్**
**ఎంజీఎంలో సర్వత్రా చర్చ**

**వరంగల్ ప్రతినిధి : జనోదయ**

ఆ ఇద్దరూ ఇద్దరే..ఇద్దరిలో ఎవరినీ కదిలించరు.. ఎవరు కూడా ఆ ధైర్యం చేయరు. ఎందుకంటే వాళ్ళు సామాన్య ఉద్యోగులు కాదు. 'మోనార్కులు' దశాబ్దాలు గడిచినా ఉన్న చోటే ఉంటారు..గట్టిగా మందలిస్తే ఏవేవో సాకులు చెబుతారు..వాళ్లకు అండదండలు పుష్కలం. అధికారులు వస్తారు బదిలీపై వెళ్తారు. కొత్తోళ్ళు వస్తారు. కానీ వీళ్ళు మాత్రం కదలరు.. కుర్చీలు వదలరు..ఇటీవల ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల్లో పెద్ద ఎత్తున గోల్ మాల్ జరిగిందని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అంతా 'సత్య' హరిచంద్రుడి లీలా అని అంటున్నారు. వివరాల్లోకి వెళితే...ఆయనను ఎవ్వరూ ఏమనుకుంటున్నా అక్కడి నుంచి కదలడు..అలా అని ఆ సీటూ వదలడు.. ఇక పదోన్నతుల విషయానికి వస్తే ష్...,' అంటాడు. కానీ పరిపాలనా విభాగంలో చక్రం తిప్పడంలో ఘనాపాటి అని పలువురు ఉద్యోగులు విమర్శించారు. అంతేకాదు కొందరికి ఆయన పేరు వింటేనే వణికిపోయే పరిస్థితి ఏర్పడింది. మాట్లాడితే మాత్రం నోటి నుంచి 'సత్య' పలుకులే వస్తాయని కొందరు వ్యంగంగా వ్యాఖ్యానించడం విశేషం. ఇంతకీ ఆయనో జూనియర్ అసిస్టెంట్. వేయి పడకల వరంగల్ మహాత్మా గాంధీ ఆస్పత్రిలో ముచ్చటగా మూడు దశాబ్దాలుగా ఉన్నచోటే ఉద్యోగం వెలగబెడుతున్న ఆ ఉద్యోగిని కదిలించే ధైర్యం ఇంతవరకు ఎవరూ చేయలేకపోయారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆస్పత్రి ఉన్నతాధికారులు, జిల్లా ఉన్నతా ధికారులు వస్తు న్నారు. బదిలీపై వెళ్తున్నారు కొత్త వాళ్ళు వస్తున్నారు కానీ జూనియర్ అసిస్టెంట్ మాత్రం ఉన్న చోటే ఉంటున్నారు ఇదెట్లా సాధ్యపడుతోంది..? అని పలువురు సందేహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆస్పత్రిలో చోటుచేసుకున్న పలు సంఘటనలపై కూడా ఆయన పాత్ర ఉండి ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ముప్పై సంవత్సరాలుగా ఉద్యోగిగా దర్పం వెలగబెడుతున్న ఆయనపై పలు ఆరోపణలు ఉన్నట్లు ఉద్యోగ వర్గాల సమాచారం. ఇటీవల వరుసగా ఆస్పత్రిలో కోట్ల రూపాయల కుంభకోణం సంఘటనలు పెద్ద ఎత్తున దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఆయా సంఘటనలలో ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో బయట పడటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నేటికీ ఉద్యోగ వర్గాలలో చర్చ సాగుతోంది. కొందరు ఉద్యోగులు ఏళ్లుగా పని చేస్తూ పదోన్నతులు సైతం తిరస్కరించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో కొం దరు ఉద్యోగులు ఉద్యోగం ఉన్నా లేకున్నా ఒకటే అన్న ఓ నిర్ణయానికి వచ్చినట్లు కూడా తెలుస్తోంది. విజి లెన్స్ అధికారుల బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపడితే మరిన్ని విస్తూపోయే నిజాలు బయటికొస్తాయని ఆస్పత్రి వర్గాల సమాచారం. ఇదిలా వుంటేఏదైనా హోదా ఉండాలంటే అందుకు సంబంధించిన అర్హత ఉండాలి. అయితే ఏ హోదా లేకున్నా ఆ ఉద్యోగి పెత్తనం చెలాయిస్తున్నాడు. అధికారుల ఉదాసీనత కొందరు ఉద్యోగులకు కలిసొస్తోంది. సీసీ (క్యాంపు క్లర్క్) ననే అహంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆయన తీరు అనేక విమర్శలకు తావిస్తోంది. అడిగేవారు లేకపోవడంతో ఆయనదే సాగుతోంది. కొన్నేళ్లుగా ఒకేచోట విధులు నిర్వహిస్తూ దర్పం వెలగబెట్టుతున్నట్లు అయన మీద అనేక ఆరోపణలున్నాయి. పలుమార్లు బదిలీ అవుతున్నా యూనియన్ నాయకుడనే సాకుతో బదిలీని పక్కనబెట్టి తన స్థానాన్ని కాపాడుకుంటూ వస్తున్నట్లు ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీనియర్ అసిస్టెంట్‌గా నర్సింగ్ హాస్టల్‌లో విధులు నిర్వహించాల్సి ఉండగా అదేమీ పట్టించుకోకుండా నేనిక్కడే పనిచేస్తా నేను సీసీని అనే ధోరణితో ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రత్యేక కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. సూపరింటెండెంట్ స్థాయి లేదా ప్రము ఖుల వద్ద సీసీగా పనిచేసే వారికి అందుకు సంబంధించిన అర్హతలు తప్పనిసరిగా ఉండాలి. ప్రధానంగా డిగ్రీ, స్టెనో గ్రఫీ తోపాటు టైప్ రైటింగ్ వచ్చి ఉండాలి.కానీ సీసీగా విధులు నిర్వహిస్తున్న ఆ ఉద్యోగికి ఆ అర్హతలు లేవని, అయినా సీసీగా కొనసాగు తున్నారని పలువురు ఉద్యోగులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పేరుకు సీసీ అయినా ఉన్నతాధికారి వలే ఆదేశాలు జారీ చేయడం, హెచ్చరికలు చేయడం ఆయనకు పరిపాటిగా మారిందని బాధిత ఉద్యోగులు ఆరోపించారు. ఉన్నతాధికారికంటే తను చెప్పిందే వేదంగా పాటించాలని పరోక్షంగా హెచ్చరిస్తుంటారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.సూపరింటెండెంట్ స్థాయి అధికారి కూడా ఏం మాట్లాడలేని పరిస్థితి నెలకొంటుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

